# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 130 గుంటూరు, మంగళవారం 20-01-2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## జ్యూరిచ్‌లో చంద్రబాబు బిజీ బిజీ



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యూరిచ్?లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్నిర్మిస్తున్నామని, రాబోయే రోజుల్లో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులతో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ప్రభావం చూపగల కమ్యూనిటీగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఒకప్పుడు నేను దావోస్?కు వచ్చినప్పుడు భారతీయులే తక్కువగా ఉండేవారు, తెలుగువారు అసలు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడ 20 దేశాల నుంచి వచ్చిన తెలుగువారిని చూస్తుంటే విజయవాడలో ఉన్నామా, తిరుపతిలో ఉన్నామా అనేంత సంతోషంగా ఉంది” అని అన్నారు. విదేశాల్లో ఉన్నా మన సంప్రదాయాలను పాటిస్తున్నారని, కోడిపందాలు తప్ప సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారని ప్రశంసించారు. తాను గతంలో విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు 195 దేశాలకు వెళ్లగలిగారని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నార్టీల పాత్ర అద్భుతమని కొనియాడారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే సదుద్దేశంతో పవన్ కల్యాణ్, బీజేపీ కలిసి వచ్చాయని తెలిపారు. “రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురావాలని కోరగానే, ఎన్నార్టీలు ఆలోచించకుండా తరలివచ్చి కూటమి కోసం పనిచేశారు. కొందరు కార్యకర్తలతో సమానంగా కేసులు కూడా ఎదుర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మీ అందరి సహకారంతో 93 శాతం స్ట్రైక్ రేట్?తో అద్భుత విజయం సాధించాం,అని చంద్రబాబు వివరించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని 18 నెలల కాలంలోనే తిరిగి గాడిన పెట్టామని, ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ విధానంతో బ్రాండ్?ను పునరుద్ధరించామని చెప్పారు. అభివృద్ధి విషయంలో మంత్రులతో తాను పోటీ పడుతూ పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించామన్నారు. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తోందని, ఏఎం గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్లతో కాకినాడలో గ్రీన్ అమోనియా ప్లాంట్ ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. దేశంలోకి వచ్చిన అతిపెద్ద పెట్టుబడి గూగుల్ రూపంలో ఏపీకే వచ్చిందన్నారు. యువతను ప్రోత్సహించడంలో భాగంగానే లోకేష్, రామ్మోహన్?నాయుడు, టీజీ భరత్ వంటి వారికి పదవులు ఇచ్చామని తెలిపారు. రామ్మోహన్?నాయుడు కేంద్రంలోనే అత్యంత పిన్నవయస్కుడైన కేబినెట్ మంత్రి కావడం గర్వకారణమన్నారు. “పదవులు వస్తే గ్లామరే కాదు, రాళ్లు కూడా పడతాయి. సవాళ్లను ఎదుర్కోవడం యువత నేర్చుకోవాలి అని హితవు పలికారు. టెక్నాలజీ ప్రాధాన్యతను వివరిస్తూ లైచెన్ స్టెయిన్ అనే చిన్న దేశం టెక్నాలజీతోనే సంపన్న దేశంగా మారిందని, అందుకే తాము కూడా క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నామని తెలిపారు. డ్రోన్ ఆపరేషన్లకు అనుమతులు వేగవంతం చేసే బాధ్యతను కేంద్రమంత్రి రామ్మోహన్?నాయుడు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా, ప్రకృతి సేద్యం, నీటి భద్రత వంటి రంగాలపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.



## వందే భారత్ స్లీపర్ టికెట్లకు కొత్త రూల్స్

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, వందే భారత్ స్లీపర్ రైళ్ల రాకతో భారతీయ రైల్వే వ్యవస్థలో ఒక కొత్త శకం ప్రారంభమైంది. ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు అందిస్తున్న తరుణంలో, రైల్వే శాఖ టికెట్ రిజర్వేషన్ మరియు రద్దు విధానంలో కొత్త, కఠిన నిబంధనలు ప్రవేశపెట్టింది. వందే భారత్ స్లీపర్ రైళ్లలో టికెట్ రద్దు చేయాలనుకునే ప్రయాణికులకు కొత్త నిబంధనలు పెద్ద షాక్ ఇచ్చే విధంగా ఉన్నాయి. ఇప్పుడు ఒక టికెట్?ను 72 గంటలకు ముందే రద్దు చేస్తే మొత్తం టికెట్ ధరలో 25% రద్దు ఛార్జీగా అవుతుంది. అయితే, టికెట్?ను 72 గంటల నుండి 8 గంటల మధ్య రద్దు చేస్తే, రైల్వే శాఖ మొత్తం టికెట్ విలువలో 50% మొత్తాన్ని రద్దు ఛార్జీగా తీస్తుంది. ముఖ్యంగా, ప్రయాణ సమయానికి 8 గంటల లోపు రద్దు చేస్తే ఏ రిఫండ్ కూడా లభించదు. అంటే ఆ టికెట్?కు మీరు ఒక్క రూపాయి కూడా తిరిగి పొందలేరు. ఈ కొత్త చర్య చివరి నిమిషం లో టికెట్లను రద్దు చేసే ప్రయాణికులను నిరుత్సాహపరచడానికి తీసుకోవడమని అధికార వర్గాలు చెబుతు న్నాయి -తద్వారా సీట్లు వృథా కాకుండా ఉండాలని లక్ష్యంగా పెట్టినట్టు తెలిపింది. రైల్వే శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది: రైళ్లలో లేదా విధానం ఉండదు. అంటే, కేవలం కన్ఫర్మ్ అయిన టికెట్లు ఉన్నవారు మాత్రమే ప్రయా ణం చేయగలరు; =ూజ లేదా వెయి టింగ్ టికెట్లను ఇవ్వడం లేకుండా పూర్తిగానే తీసివేశారు. ఈ మార్పుల వల్ల ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికను పూర్తిగా ఖచ్చితంగా నిర్ణయించి టికెట్ బుక్ చేసుకో వాల్సి ఉంటుంది, లేకపోతే రద్దు సమయంలో భారీ నష్టాలు ఎదురవచ్చు.



## బీజేపీ సారథిగా నితిన్ నబీన్

న్యూఢిల్లీ, జనవరి 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్): భారతీయ జనతా పార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడిగా ప్రస్తుత పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా ఎన్నిక కావడం లాంఛనప్రాయమైంది. 45 ఏళ్ల చరిత్ర గల బీజేపీకి తొలిసారిగా పార్టీ కంటే పిన్నవయస్సుగల నితిన్ నబీన్ తొలిసారి అధ్యక్షుడు కాబోతున్నారు. పార్టీ ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, హర్దీపసింగ్ పురి, కిరిణ్ రిజుజు తదితరులు నితిన్ నబీన్‌కు మద్దతుగా నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు. నితిన్ నబీన్‌కు మద్దతుగా వివిధ రా(ష్ట్రాల పార్టీ అధ్యక్షుల నేతృత్వంలో, పార్టీ ముఖ్యనేతలు నితిన్ నబీన్‌కు మద్దతుగా నామినేషన్లను దాఖలు చేయగా మొత్తం 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. బరిలో ఒక్కరే ఉండటంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవంగా ఖరారు కాగా, అధికారికంగా ప్రకటించడమే మిగిలింది. మంగళవారం ఉదయం 11.30గంటల తర్వాత పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, ముఖ్య నేతల సమక్షంలో ప్రధాని

## గాజా శాంతి సంఘంలోకి భారత్‌కు ట్రంప్ ఆహ్వానం!



గాజా, జనవరి 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్): ఇజ్రాయిల్–హమాస్ యుద్ధం కారణంగా తీవ్రంగా నష్టపోయిన గాజా ప్రాంతంలో పాలన, పునర్నిర్మాణ ప్రక్రియలను పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన ‘బోర్డ్ ఆఫ్ పీస్’లో భాగస్వాములు కావాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దేశానికి ఆహ్వానం పంపినట్లు సమాచారం. జనవరి 15న ప్రకటించిన 20 అంశాల గాజా శాంతి ప్రణాళికలో భాగంగా ఈ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ బోర్డుకు ట్రంప్ స్వయంగా అధ్యక్షత వహిస్తుండగా, గాజా పాలన బాధ్యతలను పాలస్తీనా టెక్నోక్రాట్ కమిటీ నిర్వహించనుంది. పాలసీ సూచనలు, సలహాలు అందించేందుకు ఒక ఎగ్జిక్యూటివ్ బోర్డు కూడా ఇందులో భాగంగా ఉంటుంది. భారతదేశానికి ఇజ్రాయిల్, పాలస్తీనా రెండింటితోనూ స్నేహ సంబంధాలు ఉండటం, ఇజ్రాయిల్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతుండటం ఈ ఆహ్వానానికి ప్రాధాన్యం చేకూరుస్తున్నాయి. గాజా యుద్ధం తరువాత మానవతా సహాయం పంపిన తొలి దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచింది. ఇదే సమయంలో గాజా ‘బోర్డ్ ఆఫ్ పీస్’లో చేరేందుకు తమకు కూడా ట్రంప్ నుంచి ఆహ్వానం అందిందని పాకిస్థాన్ ప్రకటించింది. అయితే, భారత్‌లోని ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందిస్తూ, గాజా భవిష్యత్తు విషయంలో పాకిస్థాన్ ఎలాంటి పాత్ర పోషించినా అది ఇజ్రాయిల్‌కు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. నినిట్రంప్ ప్రతిపాదనపై ప్రపంచ దేశాలు ఆచితూచి స్పందిస్తున్నాయి. సుమారు 60 దేశాలకు ఆహ్వానాలు పంపినట్లు తెలుస్తుండగా, ఇప్పటివరకు హంగేరి మాత్రమే ఈ బోర్డులో చేరేందుకు అంగీకరించింది. ఈ బోర్డు ఏర్పాటు ఐక్యరాజ్యసమితి పాత్రకు భంగం కలిగించవచ్చని ఐరోపా దేశాల దౌత్యవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గాజా ఎగ్జిక్యూటివ్ బోర్డులో టర్కీ విదేశాంగ మంత్రి హకాన్ ఫిదాన్,

2 లో



## ఆఫీసులోనే డీజీపీ ర్యాంక్ అధికారి రాసలీలలు

బెంగళూరు, జనవరి 19 (క్రైమ్ కౌంటర్ న్యూస్): కర్ణాటక రాష్ట్ర సీనియర్ పోలీస్ అధికారి డీజీపీ రామచంద్రరావు ప్రభుత్వ కార్యాలయంలో కొందరు మహిళతో ముద్దు పెట్టుకున్న వీడియో వైరల్ అయింది. ఈ వీడియో బయటకు వచ్చినప్పటి నుండి కర్ణాటక పోలీస్ శాఖ ది(గ్భాంతికి గురైంది. అలాంటి అధికారులను ఆ శాఖపై నల్ల మచ్చగా అభివర్ణిస్తున్నారు. ఇంతలో, హోంమంత్రి పరమేశ్వర్ డిజిపిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరియు సాయంత్రం నాటికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివేదిక కోరారు. ప్రస్తుతం డీసీఆర్‌ఈగా పనిచేస్తున్న రామచంద్రరావు కార్యాలయంలో ఉన్నప్పుడు తన డిపార్ట్‌మెంట్ యూనిఫాంలో ఉన్న ఒక మహిళను ముద్దు పెట్టుకున్నాడు. సూట్‌లో ఉన్న ఒక మహిళతో కలిసి ఉన్న వీడియోలతో సహా వివిధ వీడియోలు ప్రచారంలో ఉన్నాయి. ప్రత్యేకత ఏమిటంటే అక్రమ బంగారు స్మగ్లింగ్‌లో పాల్గొన్న నటి రన్యా రావు కుమార్తె. రన్యా రావు కేసు వెలుగులోకి రాకముందే డీజీఏపీ సెక్స్ వీడియోలు ఉన్నాయని తెలిసింది. డీజీపీ రామచంద్రరావు కార్యాలయంలో పోలీసు యూనిఫాంలో కూర్చుని ఒక మహిళను ముద్దు పెట్టుకుంటున్నట్లు, ఆ మహిళ టాయిలెట్‌లో హస్తప్రయోగం చేస్తున్నట్లు వీడియోలో ఉంది. ఈ విషయం ఇప్పుడు వెలుగులోకి రావడంతో రాష్ట్ర హోంమంత్రి డాక్టర్ జి. పరమేశ్వర కలత చెందినట్లు చెబుతున్నారు. అందుకే ఆయన తన కార్యాలయా

2 లో



## వైసీపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందన్న మాధవ్

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, ఏపీ రాజకీయాల్లో త్వరలోనే సంచలన పరిణామాలు చోటుచేసుకోనున్నాయని రాష్ట్ర బీజేపీ చీఫ్ మాధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం కేవలం లిక్కర్ అవినీతికి మాత్రమే పరిమితం కాకుండా అనేక అక్రమాలు, అరాచకాలకు పాల్పడిందని విమర్శించారు. అక్రమాలకు పాల్పడిన వారెవరికైనా తప్పకుండా శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకోబోతోందని వెల్లడించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తాజాగా చేసిన ట్వీట్ పై స్పందిస్తూ ఆయన ఈ మేరకు స్పందించారు. అనంతరం పార్టీ విషయాలపై మాట్లాడుతూ,

2 లో

## ఉచితంగా అక్షరాభ్యాసం, విద్యార్థులకు ఉచిత దర్శనం..



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, విద్యార్థులకు విజయవాడ దుర్గ గుడి దేవస్థానం శుభవార్త వినిపించింది. జనవరి 23వ తేదీన విద్యార్థులకు ఉచితంగా దుర్గమ్మ

2 లో



## మరోసారి పోలీస్ కస్టడీకి

పల్నాడు జిల్లా, క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 19, పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో

2 లో

# వైసీపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందన్న మాధవ్

బీజేపీలో మూడేళ్లకు ఒకసారి జాతీయ అధ్యక్షుడు మారే సంప్రదాయం ఉందని చెప్పారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీ బీజేపీ అని, దేశవ్యాప్తంగా పార్టీకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. బీజేపీ జాతీయ నూతన అధ్యక్షుడి ఎన్నిక నేపథ్యంలో తాము ఢిల్లీకి వచ్చామని వివరించారు.నితిన్ నబీన్?కు మద్దతుగా ఏపీ బీజేపీ తరఫున రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్నామని మాధవ్ తెలిపారు. ఒక్కో సెట్లో 20 మంది సభ్యులు ఉండేలా నామినేషన్లు వేస్తున్నామని చెప్పారు. మరోవైపు, ఈరోజు సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగనుంది. సాయంత్రం 4 నుంచి 6 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. అనంతరం, సాయంత్రం 6 గంటలకు పార్టీ జాతీయ కొత్త అధ్యక్షుడి పేరును బీజేపీ అధిష్ఠానం ప్రకటిస్తుంది. ఒకవేళ ఏకగ్రీవం అయితే, నిర్ణీత సమయం కంటే ముందే ప్రకటించే అవకాశం ఉంది.

# బీజేపీ సారథిగా నితిన్ నబీన్

నరేంద్ర మోదీ, పార్టీ రిటర్నింగ్ ఆఫీసర్ కె.లక్ష్మణ్‌తో కలిసి బీజేపీ నూతన అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నారు. నితిన్ నబీన్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ తెలుగు రాష్ట్రాల బీజేపీ నేతలు నామినేషన్ పత్రాలు సమర్పించా రు. తెలంగాణ బీజేపీ తరఫున పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు నేతృత్వంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్య నామినేషన్ పత్రాలను లక్ష్మణ్‌కు అందజేశారు. ఉమ్మడి బిహార్‌లోని రాంచీలో పుట్టిన నితిన్ నబీన్ తొలుత బీజేవైఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఇంటర్‌మీడియట్ చదివిన ఆయన బీజేపీ తరఫున కొన్ని రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిగా పనిచేశారు. బిహార్ బాంకీపూర్ నుంచి వరుసగా 4సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయనకు ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉంది. బిహార్ నుంచి బీజేపీ జాతీయ అధ్యక్షుడి హోదాకు ఎదిగిన తొలి నేత నితిన్ నబీన్.

# ఆఫీసులోనే డీజీపీ ర్యాంక్ అధికారి రాసలీలలు

నికి వచ్చిన రామచంద్రరావును కలవడానికి నిరాకరించారు.నినిరామచంద్రరావును సస్పెండ్ చేసే ఛాన్స్..నిప్రభుత్వ కార్యాలయంలో సీనియర్ పోలీసు అధికారి లైంగిక దుష్ప్రవర్తన కేసు వెలుగులోకి రావడంతో సిద్ధరామయ్య చర్య తీసుకున్నారు. వైరల్ వీడియో కేసుకు సంబంధించి హోం శాఖ నుండి నివేదిక కోరాడు. నివేదికను పరిశీలించిన తర్వాత ఈ సాయంత్రం నాటికి చర్య తీసుకుంటానని సిద్ధరామయ్య చెప్పారు. మరోవైపు, రామచంద్రరావు ఈ కేసుకు సంబంధించి తన మొదటి స్పందనను ఇచ్చారు, ఇది తనపై జరిగిన కుట్ర అని, దాని గురించి తనకు తెలియదని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే, ఈరోజే రామచంద్రరావు సస్పెండ్ చేసే అవకాశం ఉంది అని చెబుతున్నారు.నినిరామచంద్రరావు మొదటి ప్రతిచనిడ్యీజిపి రామచంద్రరావు హోంమంత్రి జి. పరమేశ్వరను కలవడానికి వచ్చారు. మంత్రి నిరాకరించారు. ఆ సమయంలో బయట మీడియాకు స్పందిస్తూ, రామచంద్రరావు ఇది ఒక సంవత్సరం క్రితం జరిగినట్లుగా స్పందించారు. ఆయన బెల్గాంలో సర్వీస్‌లో ఉన్నప్పుడు ఈ విషయాన్ని ప్రస్తావించారు. తరువాత, ఇదంతా ఒక కుట్ర. ఈ వీడియో గురించి తనకు తెలియదని ఆయన అన్నారు. డీజీపీ రామచంద్రరావు రాసలీల వీడియో కేసు రాష్ట్ర ప్రభుత్వానికి చాలా ఇబ్బంది కలిగించింది. డ్రగ్స్ మరియు నేర కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై కొంతమంది అధికారులను ఇప్పటికే సస్పెండ్ చేశారు. ఇప్పుడు, ఒక ప్రభుత్వ కార్యాలయంలో ఒక సీనియర్ అధికారి ఇలా చేయడం ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించింది.

## గాజా శాంతి సంఘంలోకి భారత్‌కు ట్రంప్ ఆహ్వానం!

ఐక్యరాజ్యసమితి మధ్యప్రాచ్య శాంతి సమన్వయకర్త సిగ్రిడ్ కాంగ్, యూఏఈ మంత్రి రీమ్ అల్ హాషిమీ, ఖతార్, యూఏఈకి చెందిన ఉన్నతాధికారులు సభ్యులుగా ఉన్నారు. అలాగే ఇజ్రాయిల్-సైప్రస్ వ్యాపారవేత్త యాకిర్ గాబే కూడా బోర్డులో చోటు దక్కించుకున్నారు.అయితే బోర్డు కూర్పుపై ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. టర్కీ, ఖతార్ ప్రతినిధులు ఉండటాన్ని ఇజ్రాయిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఉచితంగా అక్షరాభ్యాసం, విద్యార్థులకు ఉచిత దర్శనం..

దర్శనం కల్పించనుంది. జనవరి 23వ తేదీ మాఘ శుద్ధ పంచమి కావటంతో విజయవాడ దుర్గ గుడిలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పవిత్రమైన మాఘ శుద్ధ పంచమి రోజున కనకదుర్గమ్మ అమ్మవారు భక్తులకు సరస్వతీదేవి రూపంలో దర్శనమివ్వనున్నారు. ప్రధాన ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్టుకు ప్రత్యేక అలంకరణ చేయనున్నారు. అలాగే మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవ విగ్రహానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 500 మంది చిన్నారులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరగనుంది.

మాఘ శుద్ధ పంచమి కావటంతో జనవరి 23వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఏడింటి వరకూ దుర్గమ్మ సరస్వతీ దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఈ నేపథ్యంలోనే విద్యార్థులకు ఉచితంగా అమ్మవారి దర్శన భాగ్యం కల్పించాలని దుర్గ గుడి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. యూనిఫామ్ ధరించి, ఐడెంటిటీ కార్డుతో ఆలయానికి వచ్చే విద్యార్థులకు ఉచిత దర్శనం కల్పిస్తారు. దర్శనం పూర్తి అయిన తర్వాత విద్యార్థులకు శక్తి కంకణం, అమ్మవారి ఫోటోతో పాటు.. ఓ పెన్ను, 40 గ్రాముల లడ్డూను ఆలయ అధికారులు ఉచితంగా అందించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు అవకాశం ఉన్న నేపథ్యంలో దుర్గ గుడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

మరోవైపు మాఘ శుద్ధ పంచమి కావటంతో ఆలయాలకు భక్తుల తాకిడి పెరగనుంది. అలాగే అమ్మవారు సరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఇక నిర్మల్ జిల్లాలోని బాసర, సిద్ధిపేట జిల్లాలోని వర్గల్ ఆలయాలకు సైతం భక్తుల తాకిడి పెరగనుంది. మాఘ శుద్ధ పంచమి రోజున పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తే మంచిదని పెద్దలు నమ్ముతారు. ఈ నేపథ్యంలో ఆరోజు సరస్వతీదేవి ఆలయాలకు పెద్ద సంఖ్యలో తరలివెళ్తారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయా ఆలయాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# మరోసారి పోలీస్ కస్టడీకి


నిందితులుగా ఉన్న పిన్నెల్లి సోదరులను పల్నాడు జిల్లా పోలీసులు మరోసారి కస్టడీలోకి తీసుకోనున్నారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ మాచర్ల న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. మాచర్ల న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల ప్రకారం..ఈ నెల 20, 21, 22 తేదీల్లో మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి పిన్నెల్లి సోదరులను అప్పగించనున్నారు. జంట హత్యల కేసులో కీలక ఆధారాలు సేకరించేందుకు ఈ కస్టడీ అవసరమని పోలీసులు కోర్టును కోరగా, న్యాయస్థానం అనుమతి మంజూరు చేసింది. నెల్లూరు జిల్లా జైల్లో విచారణ

ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైల్లో ఉన్న పిన్నెల్లి సోదరులను అక్కడే విచారించేందుకు మాచర్ల రూరల్ పోలీసులు సిద్ధమవుతున్నారు. కస్టడీ కాలంలో హత్యల వెనుక ఉన్న కుట్ర, ఇతర నిందితుల పాత్ర ఘటనకు సంబంధించిన కీలక ఆధారాలు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు పల్నాడు జిల్లా పోలీసులు తెలిపారు.

మరిన్ని అంశాలు వెలుగులోకి...

గుండ్లపాడు గ్రామంలో జరిగిన జంట హత్యలు ఏపీ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఇప్పటికే పలువురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ఇప్పుడు పిన్నెల్లి సోదరులను విచారించడం మరింత ఆసక్తికరంగా మారింది. ఈ విచారణలో మరిన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు.

# విద్య, విజ్ఞానం, విచక్షణ నేటి యువతకు మార్గదర్శకం భాను ప్రకాష్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : జిల్లా పరిషత్ పాఠశాల , లింగాపురం అమరావతి మండలం.. పదవ తరగతి విద్యార్థులతో ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ ముఖాముఖి. కృత్రిమ మేధతో సాంకేతిక రంగం మరో క్రొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్న ఈనాటి ప్రపంచ వేదికపై నేటి విద్యార్థులు అత్యంత జాగ్రత్త, నిర్దిష్ట ప్రణాళికతో, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, గ్రామీణ ప్రాంత విద్యాభివృద్ధి దేశానికి రాష్ట్రానికి గ్రామ అభ్యుదయానికి పునాది అని తెలుపుతూ గ్రామీణ రైతు కుటుంబాల తల్లిదండ్రుల కష్టం శ్రమను గుర్తించి నేటి యువతరం పురోగమించాలని పదిమందికి ఆదర్శంగా నిలవాలని , మాతృభూమి మాతృభాషణ పరిరక్షించుకుంటూ సామాజిక బాధ్యతతో రేపటి సమాజ పౌరులుగా సమున్నత బాధ్యతను నిర్వర్తించాలని సృజనాత్మకతతో, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించుకుంటూ పురోగమించాలని. ఎన్నారై భాను ప్రకాష్ విద్యార్థులకు ప్రేరణ తరగతి నిర్వహించారు

# మానవత్వం చాటుకున్న ఏటుకూరి అరవింద్



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య తనయుడు ఏటుకూరి అరవింద్ బాబు మానవత్వం చాటుకున్నారు . పెదకూరపాడు గ్రామంలోని ఎస్టి కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ముంగి చిన్న సోమవారం మృతి చెందటంతో విషయం తెలుసుకున్న ఆయన చిన్న భౌతికయాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు . సమయానికి అరవింద్ తండ్రి పెదకూరపాడు మండల అధ్యక్షులు బ్రహ్మయ్య లేకపోవడంతో ఆయన స్థానంలో పార్టీకి పెద్దన్న పాత్ర వహించారు . చిన్న భౌతికాయానికి మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల పెద్ద సహాయం అందజేశారు అరవింద్ . తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నిరూపించారు . చిన్న కుటుంబం అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు . అరవింద్ బాబు వెంట మండల తెలుగు యువత అధ్యక్షులు గల్లా శివ నాగరాజు, 75 తాళ్లూరు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జంగాల వరప్రసాద్ , పెదకూరపాడు మండల ప్రజా సేవక్ ఎస్సీ నాయకులు గోగులపాటి కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు



# వందరోజులు 100 గ్రామలు కార్యక్రమానికి నీరాజనం పడుతున్న ప్రజలు






క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : **ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు** 100 గ్రామాలు కార్యక్రమానికి నీరాజనం పెడుతున్న పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు గ్రామాలలో భారీ ఎత్తున సక్సెస్ అవుతున్న వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమం సోమవారం కార్యక్రమంలో భాగంగా జూపూడి గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ బాగా ఉండాలన్న ఎమ్మెల్యే.గ్రామంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించి, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూసుకోవాలన్న ఎమ్మెల్యే.గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్న ఎమ్మెల్యే.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా పనిచేయాలని సూచించిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో ఎమ్మార్వో డానియల్, ఎండిఓ టీ . పార్వతి, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శివమాల దారులు.!!

పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 19 రిపోర్టర్ సి.రాము :అనంతపురం జిల్లా పెద్దవడుగూరు, గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం మొదటి సోమవారం సందర్భంగా శివమాల దారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలోని విగ్రహానికి వివిధ రకాల పూలమాలతో అలంకరించి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ శివ స్వాములు నీ మాట్లాడుతూ పవిత్ర మాసం మాఘ మాసం ఉంటే పాపాలను తొలగించే మాంసం అని అర్థం ఇది విష్ణువు సూర్యుడు శివుడికి అత్యంత ప్రీతికరమైనదని శివుడికి అభిషేకం చేయడం వల్ల కష్టాలు తొలగి శుభాలు కలుగుతాయని ఈ మాసంలో సూర్యోదయానికి ముందే నది స్నానం లేదా భావిస్నానం చేయడం చాలా పుణ్యప్రదం అని తెలియజేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్కాదులకు అందజేశారు.



# భాషా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామంలో షేక్ బాషా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు షేక్ జానీ మరియు స్థానిక నాయకులు ఉన్నారు

# శ్రీనివాసరావుకు పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే తెనాలి





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** తుళ్లూరు మండలం రాయపూడి గ్రామంలో తుళ్లూరు మండల తెలుగుయువత అధ్యక్షులు ముల్పూరి నరేష్ తండ్రి ముల్పూరి శ్రీనివాసరావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి ఫటానికి పుష్పాంజలి ఘటించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్

# పశువైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి: డాక్టర్ రాంబాబు

**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** అనమన మూరు గ్రామంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాంబాబు పాల్గొని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పోషకులకు పలు సూచనలు చేసి అనంతరం వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో రాష్ట్ర ప్రభుత్వం పశు వైద్య శిబిరాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు. నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో ఈ శిబిరాలు నిర్వహించబడతాయని చెప్పారు. కావున రైతులందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.



# ప్రజల సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** టిడిపి క్యాంపు కార్యాలయం నందు సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని సమస్యలపై వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వాటిని పరిశీలించి వెంటనే పరిష్కారం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం కోసమే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని తాను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పి ఈశ్వర్ యశ్వంత్ నేతృత్వంలో పోలీసులు సోమవారం కాశిరెడ్డి కాలనీ, దరువు బజార్ లలో పలు ప్రాంతాలలో అనుమానిత వ్యక్తుల ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని 3 ఆటోలు, 10 బైక్లను సీజ్ చేశారు. అనుమానిత వ్యక్తుల వివరాలను పోలీసులు రికార్డ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు, పి సి పల్లి ఎసచవతీతీచ కోటయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జూపూడి లో ప్రజల వద్దకు ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు 100 గ్రామాలు" పర్యటన కార్యక్రమాన్ని అమరావతి మండలం జూపూడిలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ 34వ రోజు జూపూడి గ్రామ ప్రజల సమస్యలను విని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు మంచి సంతృప్తి వ్యక్తం చేశారన్న ఎమ్మెల్యే.రానున్న రోజుల్లో ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, గ్రామాభివృద్ధి చర్యలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే.ప్రజల సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్న ఎమ్మెల్యే.కార్యక్రమంలో ఎమ్మార్వో డానియేలు, ఎండిఓ టీ. పార్వతి , మండల పార్టీ అధ్యక్షులు మంచినేని రాజా, అత్తులూరు సొసైటీ చైర్పర్సన్ నాగోతు నాగార్జున, చెవాల శ్యాంబాబు, బ్రహ్మయ్య మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అన్నదానం అన్ని విధాలా మేలు.




**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవవరి 19**ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చాలి అనే ఒకేఒక ఉద్దేశ్యంతో స్థాపింపబడిన కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ 2500రోజులగా నిరాటంకం గా కొనసాగుతుంది . ఈ యజ్ఞం లో అనేక మంది దాతలు పాల్గొని ట్రస్ట్ సేవా కార్యక్రమంకు సహకరిస్తున్నారు.ఎందరో ఈ అన్నదానం లో పాల్గొని ఉదయం సాయంత్రం భోజనాలతో ఆకలి తీర్చుకొంటున్నారు.ఈ రోజు అనగా సోమవారం తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామస్తులు కేబుల్ టి వి నిర్వాహకులు సత్తి శ్రీనివాసరెడ్డి తన కుమారుడు "జానకి రామా రెడ్డి"పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. శ్రీనివాస రెడ్డి అనేక పర్యాయాలు ట్రస్ట్ అన్నదాన కార్యక్రమం తనవంతు సహాయం అందిస్తూ ఉన్నారని వారికి ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని జానకి రామ్ ను ఆశీర్వదించారు. గ్రామం అంతా తెలిసిన అనుభవం ఉన్న వ్యక్తిగా శ్రీనివాస రెడ్డిమాట్లాడుతూ పేదల ఆకలి తీర్చే ఉద్దేశ్యం తో ట్రస్ట్ నడుపుతున్న ఈ అన్నదానం కార్యక్రమం వల్ల ఎందరో నిరుపేదలు, భోజనం కుదరని వారు ఆకలి తీర్చుకోవడం జరుగుతుంది అని గ్రామం కి ఇది ఒక మంచి కార్యక్రమం అని ఈ సందర్భంగా తెలిపారు.పుట్టినరోజు జరుపుకొంటున్న"జానకి రామ్"కి ట్రస్ట్ చైర్మన్ కృష్ణా రెడ్డి కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 48 అర్జీలు



**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఎస్పీ కార్యాలయం నందు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డిఎస్పి శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి రమణకుమార్ మరియు పోలీస్ అధికారులు పాల్గొని పలు ప్రాంతాల నుంచి సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను పోలీస్ అధికారులు తో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని వారు ఆదేశాలు జారీ చేశారు. పరిష్కార వేదికకు మొత్తం 48 ఫిర్యాదులు వచ్చినట్లు పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారు. ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తారింటి వేధింపులు తదితర ఫిర్యాదు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో సింగరకొండ సీఐ హజరత్తయ్య, కొండేపి సీఐ సోమశేఖర్, సంతమాగులూరు సిఐ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై దాడులు దుర్మార్గం: రామచంద్ర యాదవ్




**ఇంకొల్లు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** నాగండ్లలో బిసిలపై జరిగిన దాడి రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. బాధితులను పరామర్శించేందుకు భారతీయ చైతన్య యువజన పార్టీ అధినేత బోడే రామచంద్ర యాదవ్ గ్రామంలో పర్యటించారు.నాగండ్ల గ్రామంలో అగ్రవర్ణాల దాడిలో గాయపడిన బిసి కుటుంబాలను బోడే రామచంద్ర యాదవ్ పరామర్శించారు. బాధితులకు బిసివై పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనాదిగా వస్తున్న చెన్నకేశవ స్వామి ఊరేగింపును అడ్డుకోవడమే కాకుండా, బిసిల మనోభావాలు దెబ్బతీసేలా దాడులు చేయడం హేయమైన చర్య అని ఆయన ఖండించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే 'బిసి రక్షణ చట్టం' తెస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పారని అన్నారు. రాష్ట్రంలో బిసిలకు రక్షణ లేదని, అధికార పార్టీ నాయకులు బరితెగించి దాడులకు దిగుతున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు తన సామాజిక వర్గాన్ని కాపాడుకుంటూ బిసిలను విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు.నాగండ్ల ఘటన పై చర్యలు తీసుకుంటే ఎక్కడ ముఖ్యమంత్రి సామాజిక వర్గం కేసుల్లో ఇరుకుంటుందోనని మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పు చేసిన వారిని శిక్షించాల్సింది పోయి, పోలీసులు బాధితులనే వేధించడం ఏంటని ప్రశ్నించారు. గత 20 నెలల కాలంలో బిసిలపై దాడులు పెరిగిపోయాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు.

# పశు ఆరోగ్య శిబిరాలు



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండలంలో పీసపాడు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరమును పెదకూరపాడు ప్రాంతీయ పశు వైద్యశాల, సహాయ సంచాలకులు డాక్టర్ కొమ్మినేని. శివసారధి బాబు గారు ప్రారంభించి కరపత్రికలను స్థానిక నాయకుల చేత ఆవిష్కరించారు మరియు పెదకూరపాడు నియోజకవర్గానికి సంబంధించిన సంచార పశు ఆరోగ్య సేవ వాహనం "నిర్ణీత రోజు గ్రామంలో పర్యటన"(ఖీఱఅఇవస ఖుఎ ఎఱఆంట్ఠం) కార్యక్రమమును కూడా జెండా ఊపి ప్రారంభించారు. సహాయ సంచాలకుల వారు మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో రెండు సంచార పశు ఆరోగ్య సేవ వాహనాలు పాడి రైతుల కోసం ఉన్నవని ఒక వెహికల్ ని షెడ్యూల్ చేసిన గ్రామంలో సందర్శన చేసి ఉదయం 6 నుంచి 2 గంటల వరకు ఆ గ్రామంలో రైతు సేవ కేంద్రంలో ఉండి అనారోగ్యంతో ఉన్న పాడి పశువులకు చికిత్స అందిస్తారని మరియు రెండవ వెహికల్ ని ఎమర్జెన్సీ కోసం వాడతారని తెలిపారు. ఈ శిబిరం ద్వారా 54 పాడి గేదెలకు అనారోగ్యం మరియు పునరుత్పత్తి సమస్యలు ఉన్న పశువులకు చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగినది. 22 గేదెలకు చూడి పరీక్షలు చేసి 42 దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగినది. ఈ శిబిరం ద్వారా 48 మంది పాడి రైతులు లబ్ధి పొందారు. ఈ శిబిరంలో క్రోసూరు పశువైద్యాధికారి డాక్టర్ షేక్ బషీర్ , స్థానిక గ్రామస్థాయి నాయకులు కంచేటి భూపతి రావు గారు ,కంచేటి నరసింహారావు గారు ,కంచేటి పెద్దబ్బాయి గారు ,కంచేటి తిరుపతిరావు గారు మరియు పశువైద్య సహాయకులు అంకాల.మనీ, చట్ట గోపి, ఆంజనేయులు నాయక్, కీర్తి , షేక్ పర్వీన్ ,ఇంద్రాణి పాల్గొన్నారు. అనంతవరం గ్రామంలో పశు ఆరోగ్య శిబిరంను గ్రామ సర్పంచ్ రామయ్య గారు ప్రారంభించి కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ శిబిరం ద్వారా 48 పాడి గేదెలకు పునరుత్పత్తి మరియు అనారోగ్య సమస్యలు గుర్తించి చికిత్స చేయడం జరిగినది మరియు 64 దూడలకు నట్టల నివారణ మందులు కూడా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దొడ్లేరు పశువైద్యాధికారి డాక్టర్ .కుంద రవి కిరణ్ గారు స్థానిక గ్రామస్థాయి నాయకులు తోక వెంకటరావు గారు ,దుళ్ళ సాంబశివరావు గారు మరియు పశు వైద్య సహాయకులు సాయి శ్రీ ,పట్టా గోపి, భార్గవ్ కృష్ణ పాల్గొన్నారు.

## ఎస్సై ఖాదర్ భాష కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు




**కారంచేడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పోలీస్ స్టేషన్ పరిధిలోని దగ్గుబాడు, పోతినవారి పాలెం, స్వర్ణ గ్రామాలకు చెందిన వీరయ్య, రాజేష్, అశోక్, రాములు వారి అకౌంట్లో సైబర్ క్రైమ్ ద్వారా డబ్బులు పోగొట్టుకొని1930 కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సోమవారం ఎస్సై ఖాదర్ బాషా సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న బాధితులకు తిరిగి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయించారు. ఈ సందర్భంగా వారు ఎస్సై కు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరు తెలియని లింకులు ఓపెన్ చేయవద్దని, ఆధార్ ఓటీపీలు చెప్పవద్దని ఎసచవతీతీచ సూచించారు. ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.

## మహిళకు దక్కిన గౌరవం.. ఉత్తమ అవార్డుకు ఎంపిక



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పమిడిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని కనగాలవారి పాలెం పోలింగ్ బూత్ నెంబర్ 296 కు బూత్ లెవెల్ ఆఫీసర్ గా పని చేస్తున్న కుంభ శిరీష కు ఉత్తమ అవార్డు ను ప్రకటిస్తూ ఎన్నికల సంఘం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విజయవాడ లో తుమ్మపల్లి కళాక్షేత్రం నందు ఆమె అవార్డును అందుకోనున్నారు. ఎమ్మార్వో సుబ్బారెడ్డి, వీఆర్వోలు ఆమెకు అభినందనలు తెలిపారు

## ఎస్సై ఖాదర్ భాష కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు




**కారంచేడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పోలీస్ స్టేషన్ పరిధిలోని దగ్గుబాడు, పోతినవారి పాలెం, స్వర్ణ గ్రామాలకు చెందిన వీరయ్య, రాజేష్, అశోక్, రాములు వారి అకౌంట్లో సైబర్ క్రైమ్ ద్వారా డబ్బులు పోగొట్టుకొని1930 కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సోమవారం ఎస్సై ఖాదర్ బాషా సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న బాధితులకు తిరిగి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయించారు. ఈ సందర్భంగా వారు ఎస్సై కు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరు తెలియని లింకులు ఓపెన్ చేయవద్దని, ఆధార్ ఓటీపీలు చెప్పవద్దని ఎసచవతీతీచ సూచించారు. ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.

## మాజీ ఎంపీపీ మర్రి సుందర్ రామిరెడ్డి కి గజ్జల నివాళి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తనపల్లి నియోజకవర్గం :** రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలో మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి మర్రి సుందర్ రామిరెడ్డి కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిసి సుందర రామిరెడ్డి సతీమణి చంద్రకళ ని పరామర్శించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎసచవతీతీచర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ సందర్భంగా గణపవరం గ్రామంలోని మర్రి సుందర రామిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, బాసు లింగారెడ్డి, మర్రి సుబ్బారెడ్డి (అడ్వకేట్) సుందర రామిరెడ్డి, చీమలమర్రి వెంకటేశ్వర రెడ్డి, తవణం హనిమిరెడ్డి, సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల వెంకటేశ్వర్లు, బండి కోటి నాగిరెడ్డి, హిరా ఫ్లెక్సీ కరిముల్లా, కమల్ భాష,గాలం సుబ్రమణ్యం ,బట్టు సాంబశివరావు ,నీలం వెంకయ్య, ముష్కిర మోహన రెడ్డి,కొమెరా శ్రీను,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్యాలతో ప్రజల్లో చైతన్యం తెచ్చిన వేమన: సీఎస్

అమరావతి, జనవరి 19: వేమన శతకం తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్? కొనియాడారు. యోగి వేమన జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సీఎస్? విజయానంద్?, జీఏడీ ముఖ్య కార్యదర్శి శ్యామలరావు, సీఎంవో కార్యదర్శి రాజమౌళి, సచివాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు రామకృష్ణ తదితరులు సోమవారం వేమన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు.



## ప్రజా నాయకుడు కొమ్మాలపాటి





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** ప్రజా నాయకుడు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి, ధర్మదాత, మంచి మనిషి కొమ్మాలపాటి ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని ముత్యాల రెడ్డి నగర్ లో నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి ఆదివారం పూలమాల వేసి నివాళులు అర్పించారు కొమ్మాలపాటి శ్రీధర్ మరియు ముత్యాల రెడ్డి నగర్ డివిజన్ తేలుగుదేశం పార్టీ నాయకులు

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతికా నందమూరి తారక రామారావు





**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** తెదేపా సాంస్కృతిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కొండ్రు హనుమంతరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం సమాజమే దేవాలయం.. పేద ప్రజలే నా దేవుళ్ళని నమ్మి వారికి సేవా చెస్తూనే రాష్ట్రాభివృద్ధికి పాటుపడి తెలుగు వారి ఆత్మ గౌరవానికి నందమూరి తారక రామారావు పత్రికగా నిలిచారని ఉషోదయ కళాపరిషత్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది పిన్నమనేని పాములయ్య పేర్కొన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రాత్రి శివ గణేష్ స్టెంట్ హౌస్ ప్రాంగణంలో తెదేపా సాంస్కృతిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కొండ్రు హనుమంతరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెదేపా ను ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఎన్టీఆర్ ఆదర్శ ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారని కొనియాడారు. తెదేపా సాంస్కృతిక విభాగం సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కొండ్రు హనుమంతరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో కొలటం, చెక్క భజన, పద్య పాటల పోటీలు, బొమ్మలాటలు ఏక సాంఘిక, పౌరాణిక, ఏకపాత్రాభినయం పోటీలతో పాటు పలు సాంస్కృతిక సేవా చేస్తున్నామని ఈ అవకాశం కల్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి, సీనియర్ న్యాయవాది పూజల వెంకటకోటయ్య, తెదేపా నాయకులు, సీనియర్ న్యాయవాది దిగ్గినేని బాపయ్య చౌదరి లు ప్రసంగించారు. అనంతరం ఎనిమిది మంది కళాకారులైన ఎం.రాంబాబు, జొన్నలగడ్డ రత్నారాజ్, బి.వి.లక్ష్మయ్య, ఈ.వి ప్రసాదరావు, కాటుమాల చందర్రావు, సుభాని (ఉపాధ్యాయులు), బెహరా సాయి, సరికొండ రమాదేవి లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ సాంస్కృతి విభాగం అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, మాతంగి సాంబశివరావు, కనుమూరి రామారావు, దావులూరి శ్రీనివాసరావు, ఆళ్ల సీతారామయ్య, పున్నారావు, గద్దె రామయ్య నోముల ప్రకాష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.